# అంచలంచలుగా ప్రకటన గ్రంధ వివరణ - కార్యక్రమం 6

**అనౌన్సర్:** నేడు ప్రతీ నలుగురు క్రైస్తవులలో ఒకరు క్రీస్తు తమ జీవిత కాలంలో వస్తాడని నమ్ముతున్నారు. భవిష్యత్తును గురించి ఆసక్తితో ఉన్న మనందరికీ ప్రకటన దేవుని సదేశం. క్రీస్తు చివరగా బోధించిన సంఘారోహణ, రెండవ రాకడ, అంత్య తీర్పు వంటి ముఖ్యమైన అంశాలతో పాటు, సాతానుకు, అంత్య క్రీస్తుకు అబద్ధపు బోడలను అనుసరించే వారికి చివరికి ఏమి జరుగుతుందో ఈ ప్రకటన గ్రంథం చెబుతుంది. మహా శ్రమల కాలంలో, అర్మగిద్దోను యుద్ధంలో, రెండవ రాకడలో యేసు భూమికి తిరిగి వచ్చినప్పుడు, భవిష్యత్తులో ఏమి జరుగు తున్నదో యేసు ఈ గ్రంధంలో తెలియజేస్తున్నాడు. ఈ గ్రంధంలో ఆయన సహస్రాబ్ది గురించి, మానవులందరూ ఎదుర్కోను అంత్య తీర్పును గురించి, ప్రజల కొరకు చేసిన నిత్య ప్రణాలికల గురించి తెలుపుతున్నాడు.

ఈ రోజు దేవుడు మన భవిష్యత్తు కొరకు ఏర్పాటు చేసిన విషయాల్ని మీరు అర్థం చేసుకొనేలా ప్రకటన గ్రంధంలో ఆయన చెప్పిన సంగతులను విడమరిచి వాటిలోని మర్మములను మీకు వివరించబోతున్నాము. జాస్ ఆంకెర్బర్గ్ షో లోని ఈ ప్రత్యేక కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాము.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం. ప్రకటన గ్రంధపు అద్భుతాల్ని గురించి చర్చిస్తున్నాం. డా. జిమ్మీ డెయంగ్ మనల్ని ప్రకటన గ్రంధం లోని విషయాలను ఒక్కటొక్కటిగా

వివరిస్తున్నారు. ఆ అంశాల్ని మనం సమీక్షించబోతున్నాం. ఆ తర్వాత ఈయన చెప్పిన అంశాలోంచి, మీకు ఉన్న సందేహాలకు, మీరడుగుతున్న ప్రశ్నలకు ఈయన జవాబులు చెబుతారు. మరి, జిమ్మీ ప్రారంభించండి. మీ ముందు ఇక్కడ స్తంభాలు ఉన్నాయి. ప్రకటనలో కాలక్రమానుగుణంగా జరిగే సంగతుల్ని చెప్పారు. ఇలా కాలక్రమానుగుణంగా భోదించడము వలన, ప్రజలు అంశాన్ని చాలా సులభంగా అర్ధంచేసుకోగలరని నేను నమ్ముతున్నాను. ప్రారంభించండి.

డా. జిమ్మీ డేయోంగ్: జాస్, ప్రకటన గ్రంధం మొదటి అధ్యాయం యేసుక్రీస్తు యుక్క వ్యక్తిత్వాన్ని, శక్తిని వివరిస్తుంది. ఆ ఆదాయంలో యేసు తెల్లని వెంట్రుకలతో, అగ్ని జ్వాలలవంటి నేత్రములతో, విస్తార జలప్రవాహముల స్వరం కలిగి యున్నట్లు చూస్తున్నాం. ఆయన పాదములు పుటము వేయబడిన అపరంజిలా యున్నవి. ముఖం మహా తేజస్సుతో ప్రకాశించే సూర్యునిలాగున్నది. ఆయన చేతిలో ఏడు నక్ష్యత్రములుండి ఏడు దీపస్తంభముల మధ్య సంచరిస్తున్నాడు. నిజమే ఏడు నక్ష్యత్రములు ఏడు సంఘములకు దూతలు. ఏడు సువర్ణ దీపస్తంభములు ఏడు సంఘములు. ఇది మొదటి అధ్యాయం. క్రీస్తు శక్తి పద్దెనిమిదవ వచనములో తెలుస్తుంది. "జీవించువాడను, మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై యున్నాను".

తర్వాత ప్రకటన గ్రంథములోని రెండు మూడు అధ్యాయాలలో ఏడు సంగములకు వ్రాయబడిన పత్రికలు ఉన్నాయి. యేసు క్రీస్తు ఈ సంఘాలకు ఒక ప్రత్యేక సందేశానిస్తున్నాడు, క్రీస్తు పంపుతున్న అంతిమ సందేశం క్రీస్తు శకం 95 లో మధ్య ఆసియాలో ఉన్న ఈ ఏడు సంఘములకు క్రీస్తు పంపిన అంత్య సందేశం. సంఘ చరిత్రలో అన్ని సంఘాలకు ఇది వర్తిస్తుంది. అనేక సంఘాలున్నాయి ఎఫెస్సు సంఘం, తుయతైరా, సార్దీసు, లవదోకియా సంఘాలకు మాత్రమే కాదు, నేడు లోకంలో ఉన్న అన్ని సంఘాలకు ఇది వర్తిస్తుంది.

నాల్గవ అధ్యాయంలో ప్రకటన గ్రంథంలోని మూడు ప్రధాన విషయాలలోని మొదటి దానిని చూస్తాము. సంఘారోహనము. నాల్గవ అధ్యాయం మొదటి వచనములో పరలోకమునకు ఎక్కి రమ్మనే బూరధ్వనివంటి స్వరాన్ని ఇక్కడ యోహాను వింటున్నాడు. ఐదవ అధ్యాయంలో, దూతకోటి సమూహము "గొర్రెపిల్ల ..... మహిమను ... పొందనర్హుడని" పాడుతున్నారు కచ్చితంగా ఐదవ అధ్యాయం పన్నెండవ వచనం. ఆరవ అధ్యాయంలో మూడు ఏడు తీర్పులను గురించిన ప్రారంభమున్నది. ఏడు ముద్రల తీర్పులు, ఏడు బూరల తీర్పులు, ఏడు పాత్రల తీర్పులు: ఇరవై ఒక్క తీర్పులు ఏడు సంవత్సరాల మహా శ్రమల కాలంలో ఒకటి తరువాత ఒకటి తీవ్రమౌతాయి.

మొదటి మూడున్నర సంవత్సరాలు అబద్దపు సంఘు నేపద్యంలో సాగుతుంది. ప్రకటన 17 లో మొదటి ముద్ర విప్పబడుతుంది. అతడే కలంత్యక్రీస్తు, అతడు తెల్లని గుఱ్ఱంపై తలపై కిరీటంతో చేతిలో విల్లుతో వస్తాడు బాణాల్లేవు, అంటే ఈ ఏడేండ్ల శ్రమల కాల ప్రారంభంలో అతడు లోకంలో శాంతి నెలకొలుపుతాడన్నమాట. దానియేలు 9:27 లో చెప్పబడిన శాంతిని అతడు నెలకొల్పడముతో ఈ ఏడేండ్ల శ్రమల కాలము ప్రారంభమౌతుంది. రెండవ ముద్రతో ఎఱ్ఱని గుఱ్ఱంపైన ఒక వ్యక్తి లోకంలోకి వస్తాడు. అనేక దేశాలు ఒకటిగా కలుస్తాయి, రష్యా, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, ఇతియోఫియా, సొమాలియా, సుడాన్, సిరియా, ఈజిప్టు, టర్కీలను గురించి చెబుతున్నాము. సౌదీ అరేబియా, లేబానోను గురించి చెబుతున్నాము. ఇశ్రాయేలు దేశములోని యూదా ప్రాంతముకు వ్యతిరేకముగా యుద్ధానికి సమాయత్తమయ్యే దేశాల గురించి చెబుతున్నాము. ఈ కార్యక్రమము ప్రసారమౌతున్న సమయములో కూడా అలా జరగడము మీరు గమనించగలరు.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మీరు చెప్పిన దేశాలు యుద్ధానికి సమాయత్తమౌతున్నాయని మీకు ఎలా తెలుస్తుంది?

డా. జిమ్మీ డేయోంగ్: ఈ దేశాల్ని గురించి బైబిలు నిర్దిష్టంగా చెబుతున్నది. ఇశ్రాయేలు మీదికి యుద్ధానికి వచ్చే రెండు దేశాలు, సిరియా ఈజిప్టుల గురించి దానియేలు 11:40-45 చెప్తున్నది. ఇతర అనేక దేశాలు, యెహెజ్కేలు 38, కీర్తనలు 83 లో ఉన్నాయి. దేవుని వాక్యంలోని ఈ అధ్యాయాలు, అంత్యదినాలలో ఇశ్రాయేలు మీదికి వచ్చే దేశాల గురించి ఆ పరిస్థితుల గురించి చెబుతున్నది.

తర్వాత మిగతా ముద్రల తీర్పులు భూమిపైన అమలు చేయబడతాయి. వాటిలో భూమిపైన జీవుల్లో నాల్గవ వంతు చంపబడతాయి, ఆకలి చావులు అధికమౌతాయి, అనేక ప్రాంతాలలో భూకంపాలు జరుగుతాయి, విశ్వాసులు హతసాక్షులుగా చేయబడతారు- వీరు క్రైస్తవ విశ్వాసులుకారు, ఎందుకనగా వాళ్ళు ఆరోహణమౌతారు, వీళ్ళు మహా శ్రమల కాలంలో క్రీస్తును అంగీకరించిన వారు. వారెలా క్రేస్తును అంగీకరిస్తారు? అక్కడ ఇద్దరు సాక్షులు క్రీస్తును భోదిస్తారు. ఇది ప్రకటన గ్రంథం 11:3 నుండి 13 వరకు చదువుతాము. ఆ ఇద్దరు సాక్షులు సువార్తను భోదిస్తారు. వాళ్ళు ఏలియా, హనోకులు అనుకుంటాను. వాళ్ళు పరలోకమునకు కొనిపోబడినారు వాళ్ళు తిరిగి వస్తారు. ఎందుకనగా హెబ్రీ 9: 27 లో"మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును" వీరిరువురు చంపబడి యెరూషలేము వీధులలో మూడున్నర రోజులు వదిలిపేయబడిన తరువాత మరలా తిరిగి మృతులలోనుండి లేపబడి పరలోకమునకు వెళ్లారు.

చివరి మూడున్నర సంవత్సరాలలో బబులోనులో జరిగే సంగతులు మీకు తెలుస్తాయి. చూడండి ఈ అబద్ధపు సంఘం నశించిన తరువాత అంత్యక్రీస్తు అబద్ధపు సంఘమున్న రోమునగారాన్ని వదిలి యెరూషలేములో దేవాలయానికి వెళ్లి తానే దేవుదానని ప్రకటించుకొని తర్వాత యెరూషలేమును విడిచి వెళ్ళతాడు. సాతాను త్రిత్వములో ఒకడైన అబద్ధప్రవక్త అంత్యక్రీస్తు ప్రతిమను నిలబెట్టును. సూచనలు, అద్భుతములు మరియు ఆశ్చర్య క్రియలద్వారా ఆ ప్రతిమ మాట్లాడునట్లుగా చేయును. ఈ మధ్యలో అంత్యక్రీస్తు ఇరాకు లోని బాగ్దాదుకు 58 మైళ్ళ దూరములో యూఫ్రటీసు నదీ తీరమున నున్న నిజమైన బబులోనుకు వచ్చును. ఈ బబులోనులోనే 4500 సంవత్సరముల క్రితము అంత్యకాలమునకు సాద్రుశ్యముగా నున్న ఏక ప్రపంచ ఆర్థిక, రాజకీయ మరియు ప్రభుత్వ వ్యవస్థను నిమ్రోదు స్థాపించాడు.

చివరి మూడున్నర సంవత్సరాల శ్రమల కాలంలో బబులోను నగరంలోని ఈ పరిస్థితికి ముందు, ఏడు బూరల తీర్పులు, ఏడు పాత్రల తీర్పులు ఇక్కడ భూమిపై జరుగుతుంటాయి. ఆ ఏడు బూరల తీర్పులు జరుగుతున్న కాలంలో పర్యావరణ తీర్పును మీరు భూమిపై చూస్తారు. సముద్రంలో మూడవ భాగం రక్తమౌతుంది సముద్రంలో మూడవ భాగం చేపలు చనిపోతాయి. అంతేకాక సముద్రపు ఓడలలో మూడవ భాగం నాశనమైపోతాయి. గడ్డికాలిపోతుంది, చెట్లు కాలిపోతాయి. బూరల తీర్పులు జరిగే ఆ కాలంలో భూమండలపైన పర్యావరణ సంబంధమైన అనేక తీర్పులు జరుగుతాయి. ఐదవ తీర్పులో రోదసిలోంచి నక్షత్రాలు రాలుతాయి, మట్టులేని గొయ్యిలోనుండి లేచిన దెయ్యాలు, బైబిలు చెబుతున్నట్లుగా, మిడతల రూపమును దరించుకొనును, ఈ మిడతలు విభిన్నమైనవి వాటిని మనము మునుపెన్నడూ చూడలేదు: మనిషి ముఖం, స్త్రీల తలవెంట్రుకలు, సింహపు కోరలు, యుద్ధానికి సిద్ధమైన గుఱ్ఱములకున్న కవచాలు, తేళ్ళకుండే తోకలు కలిగి యున్నవి. అవి భూమిపైనున్న జనాభాలో మూడవ వంతును చంపును. నాల్గవ ముద్ర తీర్పులో నాల్గవ

వంతు జనాభా చనిపోగా మిగిలిన వారిలో మూడవ వంతు జనాబా ఆరవ బూర తీర్పులో చంపబడును, అంటే భూమిపైనున్న జనాభాలో సగం చంపబడుతుంది.

ఆ తర్వాత చివరి తీర్పులోనికి వెళతాం. చివరి ఏడు తీర్పులు, ఏడు పాత్రల తీర్పులు అవి వెనువెంటనే జరుగుతాయి. సముద్రములోని మిగిలిన బాగము రక్తముగా మారుతుంది, సముద్రములోని చేపలన్నీ చచ్చిపోతాయి, మనిషి భాదతో తన నాలుక కరుచుకునేంతగా సూర్యుడు వేడెక్కి మంషిని కాల్చివేయును. కనీ అతడు దేవుని వైపు తిరుగక దేవుని దూషిస్తాడు. పదహారవ అధ్యాయం పన్నెండవ వచనములో యూఫ్రటీసు నది ఎండిపోవుట చూస్తారు. మధ్య ఆసియా మరియు అవతలి ఆసియా దేశాల రాజులు ఇక్కడికి ప్రవేశించినట్లుగా మార్గమేర్పడుతుంది. మేము నేటికి కూడా భూమి జనాభాలో సగము కలిగియున్న చైనా మరియు భారత దేశము గురించి చెబుతున్నాము. దాని తరువాత నిజమైన బబులోను నాశనము చేయబడుతుంది. ఈ నిజమైన బబులోనునే అంత్యక్రీస్తు ప్రపంచ ఆర్థిక, రాజకీయ, ప్రభుత్వ వ్యవస్థల కేంద్రస్థానముగా మార్చివేస్తాడు. బబులోను ఇప్పటివరకూ ఎన్నడునూ నాశనము చేయబడలేదు; బబులోను పట్టణము ఎన్నడునూ నాశనము చేయబడలేదు. యెషయా 13,14, యిర్మియా 50,51 ప్రకటన గ్రంధం 18:10, 17మరియు 19 అధ్యాయాలు ఒక్క గంటలోనే ఈ గొప్ప పట్టణము, ప్రపంచ ఆర్థిక, రాజకీయ, ప్రభుత్వ కేంద్రస్థానమైన బబులోను పట్టణము తుడిచిపెట్టబడుతుంది.

తరువాత యేసుక్రీస్తు తిరిగి భూమిపైకి దిగివస్తాడు. జెకర్యా 14:4 చెబుతునట్లుగా యేసుక్రీస్తు యెరూషలేములో నున్న ఒలీవల కొండ మీదకు దిగివస్తారు. అప్పుడు జెకర్యా 14:2 లో ఉన్నట్లుగా ప్రపంచ సైన్యములు యెరూషలేములో సమకూడును. ప్రకటన 16:13-60 ప్రకారము సాతాను త్రిత్వము అనగా సాతాను, అంత్యక్రీస్తు, అబద్ధ ప్రవక్త సూచనలు, అద్భుతక్రియలు ఆశ్చర్యకార్యములతో ప్రపంచ సైన్యములను

అర్మగిద్దోను దండయాత్ర ప్రారంభమునకు, యుద్ధమునకు కాదు కానీ, దండయాత్రకు యెరూషలేములో సమకూర్చును.

యేసు క్రీస్తు తన దేవాలయాన్ని నిర్మిస్తాడు. యెహెజ్కేలు 40-46, వెయ్యేండ్ల పాలనలో దేవాలయ పర్వతముపై నిర్మాణంకానైయున్న ఆలయాన్ని తెలియజేస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ప్రపంచ సైన్యములు చుట్టూ కొండలు లోయలతో నిండిన యెజ్రాయేలు లోయకు చేరుకుంటాయి. నెపోలియను యుద్ధానికి అతి అనుకూలమైన స్థలము ఈ యెజ్రాయేలు లోయ అన్నాడు. వారందరూ అక్కడ సమకూడగా, యేసు వారి యొద్దకు వెళ్ళును, ప్పుడు వారందరూ చచ్చెదరు. ప్రకటన 14:19-20 లో చెప్పబడినట్లు ఆయన రక్తపు లోయలో నడుచుకుంటూ పెట్రాకు చేరుకొనును. ప్రకటన 12:6 చివరి మూడున్నర సంవత్సరములలో యూదులను ఒక ప్రత్యేకమైన ప్రాంతములో దేవుడు దాచియుంచునని యున్నాది. అదే పెట్రా అని నాఉద్దేశము. ఆయన అక్కడికి వెళ్లి యోధులను సమకూర్చి ఒలీవల కొండకు వెనుకనుండి కిద్రోను వాగు మీదుగా దేవాలయ పర్వతమునకు, ఆలయములోనికి నడిపించును. ఆతరువాత తన రాజ్యమును, వెయ్యేండ్ల రాజ్యమును స్థాపించును.

అర్మగిద్దోను యుద్ధం ముగిసిన తరువాత అంత్యక్రీస్తు, అబద్ధప్రవక్తలు అగ్ని గుండములో త్రోయబడుదురు. సాతానును భందించి వెయ్యేండ్లు మట్టులేని గోతిలో పడవేయునట్లుగా యేసుక్రీస్తు ఒక దూతను నియమించును. యేసుక్రీస్తు భూమిపై రాజ్యపరిపాలన చేయు వెయ్యేండ్ల కాలములో సాతాను అక్కడే భందించబడతుంది. ఈ వెయ్యేండ్ల కాలము తరువాత సాతాను కొంత కాలమునకు విడిపించబడును అప్పుడతడు యేసుక్రీస్తును నిజముగా అంగీకరించక కేవలు వెంబడిస్తునట్లుగా నటిస్తున్న వారిని క్రీస్తుకు వ్యతిరేకముగా సమకూర్చును.

వారు మరొకసారి యెరూషలేముకు, యేసుక్రీస్తుకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు సమాయత్త మగును. అప్పుడు యేసు సతానును బంధించి అంత్యక్రీస్తు, అబద్ధప్రవక్త ఉంచబడిన అగ్నిగుండములో పడవేయును. అప్పుడు అతి దుఃఖకరమైన సమయం, క్రీస్తే స్వయముగా న్యాయముతీర్చు మహా ధవళ సింహాసన తీర్పుజరుగును. ఆయన తనను అంగీకరించని వారినందరినీ అగ్నిగుండములో పడవేయును, అది రెండవ మరణము. అ తరువాత్ నిత్య భవిష్యత్తు: నూతన ఆకాశము, నూతన భూమి మరియు నూతన యెరూషలేము ఉండును.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది, చిన్న విరామం తీసుకుందాం. తిరిగి వచ్చిన తరువాత, విస్వసించని చిన్న పిల్లల విషయమేమిటి, సంఘారోహణ మప్పుడు వారేమౌతారు? అని పలువురు అడిగే ప్రశ్నల గురించి మాట్లాడనై యున్నాము. కనుక చూస్తూనే యుండండి, మేము తిరిగి వచ్చి వాటిని వివరిస్తాము.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది మేము మళ్ళీవచ్చాము, మనము డా. జిమ్మీ డేయంగ్ గారు ప్రకటన గ్రంధాన్ని వివరిస్తుండగా వింటున్నాము. ప్రజలు అడిగే మొట్టమొదటి ప్రశ్న, విశ్వసించని, ఇంకా నిర్ణయించుకునే వయస్సు రాని చిన్నపిల్లలు సంఘారోహణ సమయములో ఏమౌతారు?

**డా. జిమ్మీ డేయోంగ్:** మనకు సరిగ్గా తెలియదు. దానికి సరైన సమాదానం దేవుని వాక్యములో వ్రాయబడలేదు. ప్రవచనాలను గురించన ప్రశ్నోత్తరాల సమయములో తల్లులు, అమ్మమ్మలు ఇదే ప్రశ్నను అనేక సార్లు నన్నడిగారు. దానికి జవాబు రెండు రకములు: మొదటిది, రాజైన దావీదు తన చిన్న కుమారుడు చనిపోయినప్పుడు, "నేను అతని యుద్దకు పోవుదును కానీ అతనిని నాయుద్దకు తీసుకు రాగలనా"

అన్నాడు. అనగా ఈ  సన్నివేశం పసివాడు పరలోకానికి వెళ్ళినట్లుగా, దావీదు పరలోకానికి వెళ్ళినప్పుడు అతనినికలుసుకుంటాడు అని చెబుతున్నది. దీనిని బట్టి సంఘారోహణ సమయములో చిన్నపిల్లలు, గర్భములో యున్నవారు సహితము ఎత్తబడుదురనే నమ్మకము కలుగుతున్నది. అది మొదటిది. ఇక రెండవది, మత్తయి 18 లో "చిన్నపిల్లలను నాయొద్దకు రానివ్వకుండా ఆటంక పరచకుడి, అని యేసు చెప్పెను". ఆయన చిన్నవారిని ప్రేమిస్తున్నాడు. వారిని సంరక్షించుటకు పరిచారక దూతలను పంపును. పిల్లలకు ఏమి సంభవించిననూ, యేసు వారిని ప్రేమించుచున్నాడు గనుక వారిని సంరక్షించును. మనము వారిని గూర్చి చింతించనవసరము లేదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : సరే, సంఘారోహనము గురించిన రెండవ ప్రశ్న. కొందరు ప్రజలు సువార్తను విన్ననూ ప్రభువును రక్షకునిగా అంగీకరించే క్రమములో ఉన్నారుకానీ పూర్తిగా అంగీకరించలేదు. సంఘారోహణ మప్పుడు క్రీస్తును అంగీకరించన వారు ఎత్తబడగా వీరు విడిచిపెట్టబడ్డారు. అటువంటి వారికి శ్రమల కాలంలో మరొక అవకాశము ఇయ్యబడుతుందా?

**డా. జిమ్మీ డేయోంగ్:** జీవితములో ఈ మూడు పనులు చేసిన వారికి శ్రమల కాలం మరొక అవకాశం లభిస్తుందని నేననుకోను: వాటిలో మొదటిది, సువార్తను వినుట; రెండవది, సువ్రను అర్ధము చేసుకొనుట; మూడవది, తెలిసి తెలిసి సువార్తను అంగీకరించకుండుట. రెండవ థెస్సలొనిక 2:8-12 లో సువార్తను విని ఆర్ధముచేసుకొని, తిరస్కరించిన వారికి దేవుడు సాతాను, అంత్యక్రీస్తు తామెవరమో, రక్షణ పొందుటకు ఏమేమి చెయ్యాలో అని చెప్పే అబద్ధములను వినులాగున బలమైన శిక్షను విధించును అని యున్నది. వారికి మరొక అవకాశమివ్వబడదు. కానీ యోహాను చెబుతున్నాట్లు ఈ మహా శ్రమల కాలములో ప్రపంచమంతటా వ్యాపించి యున్న స్త్రీ సాంగత్యము ఎరుగని 1,44,000 మంది యూధులకు ఒక్కొక్కరికీ ఇద్దరు సాక్షులు సువార్తను

ప్రకటించెదరు. యేసుక్రీస్తును అంగీకరించుటకు అవకాశమివ్వబడని వారేవరనగా, సంఘారోహనమునకు ముందే సువార్తను విని, అర్థముచేసుకొని, తిరస్కరించిన వారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : జిమ్మీ కొందరు , సంఘరోహనము శ్రమల కాలం మధ్యలో జరుగునని, మరికొందరు శ్రమకాల అంతములో అంటారు. మీరెందుకు బాబిలులో శ్రమల కాలమునకు ముందు సంఘారోహనము జరుగునని, క్రైస్తవ విశ్వాసులు రానైయున్న శిక్షలలో దేనినీ అనుభవించరని చెబుతున్నాట్లు ఎలా అనగలరు? దానికి గల వాక్యాదారమేమిటి?

**డా. జిమ్మీ డేయోంగ్:** ప్రకటన గ్రంథం మూడవ అధ్యాయం పదవ వచనం. ఇది ఫిలదెల్ఫియాలోని సంఘములో ఉన్న పిల్లలకూ, పెద్దలకూ సంఘమునకు వచ్చు వారందరికీ వ్రాయబడిన పత్రిక. అక్కడ "రాబోవు శోధన కాలములో నేనును నిన్ను కాపాడెదను" అనియున్నది, రాబోవు శోధన కాలములో, అదే శ్రమల కాలము. ఆయన "నిన్ను తపిస్తాననడములేదు" కేవలము "నిన్ను కాపాడెదను" అని మాత్రమె యున్నది. అది ఒక కారణము.సంఘము అనే మాట ప్రకటన గ్రంధములో 25 సార్లు వాడబడినది. 19 సార్లు 4 అధ్యాయమునకు ముందు అనగా సంఘారోహనమునకు ముందు వాడబడగా, ఆరుసార్లు ప్రకటన 19:11 తరువాత అనగా క్రీస్తు రెండవ రాకడ తరువాత యున్నది. కనీ ఏడేండ్ల శ్రమల 16 అధ్యాయాలలో ఎక్కడా సంఘమును గురించి వ్రాయబడలేదు. జాస్, దేవుడు మనలను శ్రమల కాలంలో ఉంచడం మరచిపోయాడా, లేక మనము శ్రమల కాలములో ఉండకూడద. ఐతే మనమా కాలములో యుండక పోవడానికి మరొక కారణమున్నది. శ్రమల కాలానికి మూడు కారణాలున్నాయి: యోధులను యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించు నట్లు చేయుటకు; అన్య దేశముల శక్తిని కడముట్టించుటకు; సాతాను త్రిత్వమైన, సాతాను, అబద్ధ

ప్రవక్త మరియు అంత్యక్రీస్తును అంతమొందించుటకు. మనము ఆ కాలములో ఉండము. ఆయన మనలను శిక్షనుండి తప్పించును. ఆ శ్రమకాల ప్రారంభమునకు ముందే ఆయన మనలను తోడుకొనిపోవును.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ప్రపంచ చరిత్రలో అత్యున్నతమైన దేశం, బలమైన దేశం, అన్ని దేశాలకన్నా సంపన్నదేశమైన ఆమెరికాకు అంత్య దినాలలో ఏమౌతుందని ప్రజలు అందరూ అడుగుతుంటారు. ఇంత బలమైన అమెరికా అంత్యదినాలవైపు వెళుతుంటే మనం అమెరికాను బైబిలు ప్రవచనంలో ఎక్కడ కనుగొనగలం?

**డా. జిమ్మీ డేయోంగ్:** జాన్, బైబిలు ప్రవచన ప్రశ్నోత్తరాల సమయములో అందరూ దీనినే అడుగుతారు. అమెరిక దేశము ప్రవచనాలలో ఎక్కడా వ్రాయబడలేదు. జెకర్యా 14:2 లో క్రీస్తు రాకడకు ముందు శ్రమల కాల అంతములో అన్ని దేశములు యెరూషలేములో కూడుకొనునని వ్రాయబడి యున్నది. సంఘారోహనము తరువాత అమెరికా ఈ లోకంలో ఉన్నట్లయితే అదికూడా అన్నిదేశాలతో కూడుకుంటుంది.

వినండి, నేను దీన్ని ఊహించి చెబుతున్నాను. సంఘరోహనము తరువాత ఈ దేశముయొక్క వెన్నెముక మాయమైపోతుందని నేననుకొనుచున్నాను. సాంఘికపరముగా, విద్యాపరముగా, సైనికపరముగా, ఆర్థిక పారముగా దిగజారిపోతున్న, పిల్లలను చంపుచు, సోదోమియ్యుల జీవిత విధానమును వీధులలో జరిగించుచున్న దేశమునకు దేవుడు తీర్పు తీర్చును. మొదటి స్థానములో ఉన్న అమెరికా మూడు, నాలుగు, ఎనిమిది, తొమ్మిది, ఇరవైయ్యవ స్థానానికి పడిపోవును. శ్రమలకాల చివరకు వారు నిర్వీర్యులై పనికిమాలిన వారౌతారు.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : సరే. ప్రజలు అంత్యక్రీస్తును గురించి తెలుసుకోవాలనుకుంటున్నారు. మీరెన్నో సంగతులను తెలియజేసారు. మొదటిగా, అంత్యక్రీస్తు యూధుడై యుంటాడని పలువురు అనుకుంటున్నారు. అంత్యక్రీస్తు యూధులలోనించి వస్తాడంటారా?

డా. జిమ్మీ డేయోంగ్: లేదు, సార్, మనమలా అనుకోకూడదు, ఎందుకనగా అంత్యక్రీస్తు అన్యుడై సాతానుచే బలపరచబడతాడు. దానియేలు 7:7 పది కొమ్ములుగల నాలుగవ అన్యప్రపంచ శక్తిని గురించి చెబుతున్నాది. అది పునరుద్ధరించబడిన రోమా సామ్రాజ్యమని 24 వచనములో యున్నది. ఆ పదికొమ్ములలోనుంచి ఒక చిన్న కొమ్ము పుడుతుంది అది అంత్యక్రీస్తుకు ఉండే 27 పేరులలో ఒకటి. అనగా అంత్యక్రీస్తు అన్యులలోనుండి వచ్చును. మీరు ప్రకటన 13 అధ్యాయా అంత్యక్రీస్తును గురించిన పూర్తి వివరణ ఇస్తున్నది, అది తిరిగి దానియేలు 7 అధ్యాయములోని చిరుతపులి, ఎలుగుబంటి, సింహమునకు గల సంబంధమును తెలియజేస్తుంది. అవి దానియేలు 7 లో అతడు చూచినా దర్శనములోని ప్రతిమలు. అది అన్యుల దేశాన్ని గురించి చెబుతున్నది. అనగా అంత్యక్రీస్తు అన్యుల దేశస్థుడు.

తర్వాతి ప్రశ్న- యూధులు అతడిని మెస్సయ్యగా ఎందుకు అంగీకరిస్తారు? నేను 2 థెస్సలొనిక 2:8-12 వివరిస్తున్నాప్పుడు "ఇందుచేత సత్యమును నమ్మక దుర్నీతియందు అభిలాషగల వారందరునూ శిక్షావిధి పొందుటకై, అబద్ధమును నమ్మునట్లు మోసముచేయు శక్తిని దేవుడు వారికీ పంపుచున్నాడు". యేసు క్రీస్తును విశ్వసించి నిజమైన మెస్సయ్యగా అంగీకరించిన ఏ యూదుడునూ ఈ ఏడేండ్ల శ్రమల కాలములో అంత్యక్రీస్తును మెస్సయ్యగా అంగీకరించడు. ఆ కాలములో యేసుక్రీస్తును తిరస్కరించిన యూధులు మరియు అన్యులు అబద్ధమును నమ్మునట్లుగా దేవుడు వారిమీదికి శిక్షవిధిని పంపును. అతి పెద్ద అబద్దమేమనగా ఈ అన్య లోకాధికారి అంత్యక్రీస్తు యూధుల మెస్సయ్య అనడము.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఈ కార్యక్రమ్మాన్ని ముగిస్తున్నాము. ప్రపంచ వ్యాప్తంగానూ, అమెరికాలోను దీన్ని చూస్తున్న మీరు, జాగ్రత్తగా వినండి. మీకు తీర్పు తీర్చే వానిగా యేసును కలుసుకోక ముందే ఆయనే రక్షకుడని ఎలా తెలుసుకుంటారు?

డా. జిమ్మీ డేయోంగ్: జాస్, శుభవార్త ఏమిటంటే యేసు క్రీస్తు లోకములో జన్మించెను,అద్భుత రీతిలో లోకంలో జన్మించెను, అద్భుత జీవితమును జీవించెను, భయంకర మ,మరణమును పొందెను, కానీ ఆశీర్వాదకరముగా, అద్భుతకరముగా పునరుత్థానుడాయెను. మనము దానిని విశ్వసించాలి.నా స్నేహితుడా మీరలా విశ్వసించినట్లైతే నీకు రక్షకుడు అవసరమని ఒప్పుకొని యేసుక్రీస్తు యొక్క మరణ, బూస్థాపన మరియు పునరుత్థానమును నమ్ముము; ఆయన సిలువలో మరణించినప్పుడు నీ పాపములను కడిగివేసెనని నమ్ముము. కానీ అయన మరణమునుండి పునరుత్థానుడగుట వలన ఆయన ఎమైయున్నానని చెప్పినాడో అద్దైయున్నాడని, మరియు ఆయన ఏది అనుగ్రహిస్తానని వాగ్ధానము చేసెనో అ నిత్యజీవమును అనుగ్రహించ సమర్ధుడని రుజువుచేసేను. ఈ చిన్న మూడు  మాటల ప్రార్ధన చెయ్యండి: యేసు, నేను పాపిని; యేసు, నీవు పాపులను రక్షిస్తావు; యేసు, ఇప్పుడే నన్ను రక్షించు. నీవునూ ఈ మూడు మాటల ప్రార్ధన చేసి యేసుక్రీస్తును మీ ప్రభువు మరియు రక్షకునిగా కలిగియుండి ఆయనతో నూతన యెరూషలేములో, నిత్య లోకములో తరతరములు యుండండి.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : జిమ్మీ, గొప్పసంగతుల్ని బోధించారు. ఎంతో చక్కని ఉదాహరణలనిచ్చారు. కార్యక్రమాన్ని చూస్తున్న పలువురు ప్రజలు, ప్రకటన గ్రంధంలో దేవుడు మనకు భవిష్యత్తును గురించి చెబుతున్న అంశాలను ప్రజలు అర్ధంచేసుకోవడానికి మీరు సహాయపడ్డారనుకుంటాను. మీకు చాల

కృతజ్ఞ్యతలు, ప్రియులారా, చెప్పబడిన సమాచారాన్ని హృదయములో బద్రముచేసుకొని ప్రకటన గ్రంధాన్ని మరింత లోతుగా అధ్యనం చేస్తారని ఆశిస్తున్నాం.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org